పీయూలో డిజిటల్ మార్కెటింగ్‌పై జాతీయ సదస్సు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న కన్వీనర్ అర్జున్‌కుమార్

పాలమూరు, జనవరి17: మహబూబ్‌నగర్‌లోని పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈనెల 29 నుంచి 30వ తేదీ వరకు బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు కన్వీనర్ డా.అర్జున్‌కుమార్ తెలిపారు. ఈ సదస్సులో మానవ వనరులు, ఫైనాన్స్ సేవలపై దాని ప్రభావం అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు 300 మంది విద్యావేత్తలు, విద్యార్థులు రాబోతున్నారన్నారు. అలాగే ఈ సదస్సుకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించుకుందాం: ఎమ్మెల్యే

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్ జనవరి 17: మండల సమస్యలను పరిష్కరించుకుందామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ శ్యామలమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధికారులు అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులు నివేదికను రొటీన్‌గా చదివి వినిపించడమే కాకుండా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, వీలైనంత త్వరగా పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పీటీసీ వెంకటయ్య, వైస్ ఎంపీపీ దూల తిప్పయ్య, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన చివరి సర్వసభ్య సమావేశం సందర్భంగా మండలంలోని సర్పంచులను ఎంపీటీసీల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించామని ఎంపీడీవో శశికళ తెలిపారు.

నేటి నుంచి స్థాయీసంఘ సమావేశాలు

నారాయణపేట, జనవరి 17: పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో 19, 20 తేదీల్లో స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో శైలజ తెలిపారు. 19న 2, 3, 4, 5వ స్థాయి సంఘాల సమావేశాలు, 20న 6, 7, 1వ స్థాయి సంఘాల సమావేశాలు ఉంటాయన్నారు.

మార్కెట్‌లోకి న్యూ వర్షన్ క్రెటా

మార్కెట్‌లోకి కొత్త క్రెటా విడుదల చేస్తున్న యాజమాన్యం

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 17: మహబూబ్‌నగర్ మార్కెట్‌లోకి ట్రెండ్ హ్యుందాయ్ కారు షోరూం వారు మిడ్ సైజు ఎస్యూవీ కొత్త వర్షన్ క్రెటా కారును మహబూబ్‌నగర్ జిల్లా రవాణా శాఖ అధికారి నరేశ్‌తో కలిసి షోరూం మేనేజింగ్ డైరెక్టర్ గట్టు గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు సిరిచందన, హర్షిత్‌రెడ్డి లాంఛనంగా బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈసందర్భాంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మకాల్లో 65 శాతం ఎస్వీయూలే ఉంటాయని, 2030 నాటికి కార్ల విక్రయాల్లో విద్యుత్ వాటా 20 శాతం సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కార్ల ధరలు ఎక్స్ షోరూం ధరలకే అందిస్తామని, లెవల్ 2ఏడీఏస్ సేఫ్టీ సూట్, 1లీటర్ టర్బోజీడీఐ ఇంజిన్‌తో వస్తున్న కొత్త క్రెటా ఏడు వేరియంట్లలో అందుబాటులో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో హ్యుందాయ్ కంపెనీ మేనేజర్ శివకుమార్, షోరూం సేల్స్ మేనేజర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానలోని టీడయాగ్నస్టిక్‌లో ఖాళీగా ఉన్న ఎండీ పాథాలజిస్టు, ల్యాబ్ మేనేజర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈనెల 29వ తేదీలోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రవినాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. 31వ తేదీలోగా పరిశీలించి, ఫిబ్రవరి 5న మెరిట్ జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు. 8న అభ్యంతరాలు స్వీకరణ, 15న తుది జాబితా ఉంటుందని, మరింత సమాచారం కోసం జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

సర్పంచులనే పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమించాలి

నవాబ్‌పేట, జనవరి 17 : ప్రస్తుతమున్న సర్పంచులనే పదవీకాలం ముగిసిన తర్వాత పర్సన్ ఇన్‌చార్జీలుగా కొనసాగించాలని వివిధ గ్రామాల సర్పంచులు బుధవారం ఎంపీడీవో శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో 18నెలల పాటు ఎస్ఎఫ్‌సీ నిధులు రాక సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశారన్నారు. అలాగే గతంలో చేసిన పనులకు నేటికీ బిల్లులు రాలేదని, సర్పంచుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ఇప్పుడున్న సర్పంచులనే పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమిస్తే వారికి పెండింగ్‌లో ఉన్న బిల్లులు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సర్పంచులు గోపాల్‌గౌడ్, సత్యం, లక్ష్మారెడ్డి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పరిశ్రమల స్థాపనకు అనుమతులివ్వాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్
- టీఎస్ ఐపాస్, టీ ప్రైడ్‌లపై సమావేశం

మహబూబ్‌నగర్, జనవరి 17: టీఎస్-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన అన్ని దరఖాస్తులకు నిర్దేశించిన సమయంలోగా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ రవి నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నిర్వహించిన టీఎస్ ఐపాస్, టీ ప్రైడ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అన్ని దరఖాస్తులను కాలుష్య నియంత్రణ మండలి సహా, సంబంధం ఉన్న అన్ని శాఖలు పరిశీలించి సకాలంలో అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. టీప్రైడ్ కింద షెడ్యూల్డ్ కులాలు తెగలకు సంబంధించిన 4 ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో దరఖాస్తు రాగా, వాటికి అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది. ఈనెల 19న జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి సెజ్‌లోని పరిశ్రమల జిల్లా స్థాయి కమిటీ తనిఖీ చేసి 20వ తేదీన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ విద్యులత, జిల్లా రిజిస్ట్రార్ రవీందర్, కాంతరావు, సయ్యద్‌జాకీర్, జగన్మోహన్, భాస్కర్, వెంకటేశ్వర్లు, చత్రు నాయక్, యాదయ్యగౌడ్, విజయ్‌కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

25న అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్, జనవరి 17: జాతీయ స్థాయి ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న జిల్లాస్థాయిలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం ఆయన నిర్వహించిన టెలికా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

న్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, తాసీల్దార్లతో మాట్లాడారు. బుధవారం ఓటరు జాబితా సవరణకు వచ్చిన ఫారాల పరిష్కారం, జాతీయ ఓటర్ల దినోత్సవంపై ఈవీర్వోలు, ఏఈఆర్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించాలని కొత్తగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లకు ఓటరు గుర్తింపుకార్డు పంపిణీ చేయాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు వినియోగంపై ఓటర్లందరికీ అవగాహన కల్పించేలా రంగోలీతోపాటు, వివిధ రకాల పోటీలు నిర్వహించాలన్నారు. దీనిపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పెండింగ్ బియ్యం వెంటనే అందించాలి

రైస్‌మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

దేవరకద్ర, జనవరి 17: రైస్‌మిల్‌లో పెండింగ్‌లో ఉన్న బియ్యాని వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు రైస్‌మిల్ యజమానులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పెద్దగోప్లాపూర్ సమీపంలోని మహలక్ష్మి రైస్‌మిల్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్‌మిల్లుల్లో ఎక్కువ మొత్తంలో బియ్యం నిల్వ చేయరాదని, మిల్లులో 23 ఏసీకే బియ్యం ప్రభుత్వానికి అందజేయాలని యాజమని సాయిబాబాకు సూచించారు. వెంటనే బియ్యం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్‌వో, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

20నుంచి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

అధికారులతో మాట్లాడుతున్న నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జనవరి 17: ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 5వరకు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పారిశుధ్య కార్యక్రమాలు చేయాలన్నారు. రహదారుల వెంట ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని, డ్రైనేజీలలో పూడికను తొలగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయ ప్రాంగణాలను శుభ్రపరచాలన్నారు. కోస్గి మున్సిపాలిటీలో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనుమతి లేని డబ్బాలు తొలగించాలన్నారు. మక్తల్ మున్సిపాలిటీలో పందుల సంచారం ఎక్కువగా ఉందని, పందుల యజమానులకు నోటీసులు అందజేసి వాటిని తొలగించాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలన్నారు. సోమవారం నుంచి ఏఈలు గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. ధన్వాడ మండలంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో చేతిపంపులు, కుళాయిల వివరాలు పంపించాలన్నారు.

రాయిచూర్ వాహనాల దారి మళ్లింపు

మరికల్‌లో వాహనాలను దారి మళ్లిస్తున్న పోలీసులు

మరికల్, జనవరి 17: కర్నాటక రాష్ట్రంలోని దేవసూగూర్ వద్ద అంతర్రాష్ట్ర రాహదారిపై మరమ్మతులు నిర్వహిస్తున్న దృష్ట్యా నేటి నుంచి 45రోజుల పాటు రాయిచూర్ దారిని మూసివేశారు. మరికల్ నుంచి గద్వాల మీదుగా రాయిచూర్ వెళ్లాలని సూచిస్తూ మరికల్ వద్ద పోలీసులు వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

అదనపు రైలు నడపాలి..

అంతర్రాష్ట్ర రాహదారి మరమ్మతుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా రైల్వే అధికారులు కాచిగూడ నుంచి రాయిచూర్ వరకు వయా దేవరకద్ర, మరికల్, జక్లేర్, మక్తల్, కృష్ణా మీదుగా అదనపు రైళ్లను నడపాలని బీజేపీ సీనియర్ నాయకులు నర్సన్‌గౌడ్ రైల్వే అధికారులను కోరారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాయిచూర్ నుంచి హైదరాబాద్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని, 45 రోజుల పాటు వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

టైరోడ్ వద్ద వాహనాల మళ్లింపు

కృష్ణ, జనవరి 17: మండలంలోని గుడెబల్లూర్ పంచాయతీ పరిధిలోని టైరోడ్ వద్ద రాయిచూర్ వెళ్తున్న వాహనాలు సైదాపూర్ మీదుగా వెళ్లాలని ఎస్సై విజయ్‌భాస్కర్ సూచించారు. బుధవారం వాహనాలను ఈదారిలో నిలిపివేశారు.

అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

కోస్గి, జనవరి 17: అందరూ కలిసికట్టుగా పనిచేసి మండంలో అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా మా ర్చుద్దాం కుందాని కొడంగల్ 'కాడ' ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మా ట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యాశాఖ, ఇరిగేషన్ అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో నోటీసులు జారీ చేయాలని తీర్మానించారు. సమావేశంలో ఎంపీపీ మధుకర్‌రావు, తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కాళప్ప, వైస్‌ఎంపీపీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన నోటి ఆపరేషన్

నారాయణపేట, జనవరి 17: పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో వైద్య బృందం అరుదైన నోటి సంబంధిత ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. మద్దూర్ మండలం చింతల్‌దిన్నె గ్రామానికి చెందిన నందిని కొంతకాలంగా నోటి సంబంధిత వ్యాధితో బాధపడుతూ మాట్లాడడానికి ఇబ్బందిపడేది. వైద్యం కోసం జిల్లా దవాఖానకు రాగా, రోగిని పరీక్షించిన వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి నాలుక కింద ఏర్పడిన గడ్డలను తొలగించారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ నోట్లో లాలాజల గ్రంథులు మూసుకుపోవడం వలన నాలుక కింద గడ్డ మాదిరిగా ఏర్పడతాయని, ఇది నాలుక క్యాన్సర్‌కు దారితీస్తుందన్నారు. సూపరింటెండెంట్ రంజిత్ కుమార్‌తో పాటు వైద్యులు మల్లికార్జున్, నీలవర్ణ, విజయలక్ష్మి తదితరులు శస్త్ర చికిత్సలో పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

కోస్గి, జనవరి 17: ఇటుకల వ్యాపారస్తులకు కోస్గి సీఐ జనార్దన్ కౌన్సెలింగ్ ఇచ్చారు. బుధవారం కోస్గి మండలంలోని పలు బట్టీల వ్యాపారస్తుల దగ్గరకు వెళ్లి సీఐ మాట్లాడుతూ 18ఏండ్లలోపు బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఎస్సై శ్రీనివాసులు ఉన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ : ఒకరి మృతి

మక్తల్ టౌన్, జనవరి 17: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మక్తల్ మండలం నర్సిరెడ్డి పల్లి సమీపంలో బుధవారం చోటుచేసుకున్నది. నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన నారా కొండయ్య ఎన్జీవో సర్వే నిమిత్తం మక్తల్ మండలం చిట్యాల వచ్చారు. సర్వే ముగించుకొని తిరిగి వెళ్తుండగా మక్తల్ మండలం ఉపర్పల్లికి చెందిన రాకేశ్వర్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై ఉపర్పల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాడు. నర్సిరెడ్డిపల్లి వద్ద కొండయ్య వాహనాన్ని ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమైంది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. మక్తల్ ఎస్సై పర్వతాలును వివరణ కోరగా, రోడ్డు ప్రమాదం జరిగిన విషయం వాస్తవమేనని, ఫిర్యాదు అందలేదన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండి పోటీలు

ఎడ్లబండి పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖరెడ్డి

మరికల్, జనవరి 17: సంక్రాంతి వారోత్సవాలను పురస్కరించుకొని మరికల్ వికాస వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎడ్లబండి పోటీల్లో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారని నారాయణపేట జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖరెడ్డి అన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా 8తులాల వెండి కడియాన్ని ఎలిగండ్లకి చెందిన రైతులు గెలుపొందారు. రెండో బహుమతిగా 5 తులాల వెండి కడియం, మూడో బహుమతిగా 3తులాల వెండి కడియాన్ని మరికల్ రైతులు గెలుపొందారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, అఖిలపక్ష నాయకులు గిల్ల కృష్ణయ్య, వీరన్న, శ్రీనివాసులు, కర్లీ కృష్ణయ్య, కేడీఆర్, ఎల్.రాములు, జంగిడి రవి, మల్లయ్య. మరికల్ వికాస వేదిక అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సభ్యులు శివకుమార్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బమతులు ప్రదానం

నర్వ జనవరి17: మండలంలోని బెక్కర్‌పల్లిలో సంక్రాంతి పండగ, ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బుధవారం నిసర్పంచ్ గౌరమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కారుకొండలో..

నవాబ్‌పేట, జనవరి 17 : మండలంలోని కారుకొండలో రజినీకాంత్ స్మారక క్రికెట్, వాలీబాల్, కబడ్డీ టోర్నీ బుధవారం ముగిసింది. టోర్నీలో పాల్గొన్న 80 మంది క్రీడాకారులకు రజినీకాంత్ సోదరుడు, బీఆర్ఎస్ నాయకుడు శంకర్ టీ షర్టులు అందజేశారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో శివశంకర్ టీమ్ విజేతగా నిలువగా, రమేశ్ జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నది. వాలీబాల్‌లో చింటు టీమ్ ప్రథమ, రాజశేఖర్ టీమ్ ద్వితీయ, కబడ్డీలో నవీన్ టీమ్ ప్రథమ, అరుణ్ టీమ్ ద్వితీయ బహుములు సాధించాయి. గెలుపొందిన జట్లకు సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ గోపాల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నారాయణ, నాయకులు శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళిలా జరుపుకోవాలి

శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న శాంతకుమార్

భూత్పూర్, జనవరి 22: అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 22ను ప్రతి ఇంట్లో దీపావళిలా జరుపుకోవాలని బీజేపీ జిల్లా కోశాధికారి శాంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధిచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా 350సీట్లను సాధిస్తుందని, ఎన్‌డీఏ కూటమి దాదాపు 400సీట్లను గెలుస్తుందన్నారు. దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ దాదాపు 10సీట్లను కైవసం చేసుకుంటుందన్నారు. పాలమూరు పార్లమెంట్‌కు బీజేపీ తననే అభ్యర్థిగా ఖరారు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, సత్తూర్ సత్యయ్యగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్, మండల నాయకులు గొడుగు ఆంజనేయులు, మల్లేష్, శ్రీశైలం, రాము తదితరులు పాల్గొన్నారు.

యువతిపై అత్యాచార యత్నం

మహ్మదాబాద్, జనవరి 17: పొలానికి వెళ్లిన ఓ యువతిపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని జూలపల్లికి చెందిన జోగు నర్సిములు అదే గ్రామానికి చెందిన యువతిని పొలం వద్ద అత్యాచార యత్నానికి పాల్పడడంతో, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కిడ్నాప్ కేసు నమోదు

మహ్మదాబాద్, జనవరి 17: బంధువుల ఇంటికి వచ్చిన బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం సేడెం తాలూకా కోట్రికా గ్రామానికి చెందిన అశోక్ తన కుటుంబ సభ్యులతో మండలంలోని సాలార్‌నగర్ గ్రామానికి వచ్చారు. నారాయణ పేట జిల్లా కోస్గి మండలం గుండ్లపల్లికి చెందిన యాదయ్య అశోక్ కూతురు(బాలిక)కు మాయమాటలు చెప్పి బైక్‌పై ఎక్కించుకుని హైదరాబాద్ తీసుకెళ్లాడు. దీంతో యువతి తండ్రి అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, జనవరి 17 : మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లికి చెందిన తిరుపతయ్య యాదవ్(33) చిన్నఆదిరాల శివారులో చెట్టుకు ఉరేసుకొని వేలాడుతుండటాన్ని బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈనెల 12న కేశంపేట మండలం దత్తాయపల్లికి వెళ్లిన తిరుపతయ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తరుణంలో బుధవారం జడ్చర్ల మండలం చిన్నఆదిరాల గ్రామ శివారులో తిరుపతయ్య మృతదేహాన్ని గుర్తించారు. కారు మెకానిక్‌గా పనిచేస్తున్న తిరుపతయ్యయాదవ్ కొంతకాలంగా ఆన్‌లైన్ జూదానికి అలవాటు పడి అప్పులపాలైనట్లు తెలిసింది. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, జనవరి 17: 2024-25 విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ దేవసేన బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందన్నారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం టీఎస్‌డబ్ల్యూఆర్‌సీవోఈ కళాశాలల్లో ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రైతు రాఘవరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), జనవరి 17: మండలంలోని ముత్యాలంపల్లికి చెందిన సేంద్రియ వ్యవసాయ రైతు రాఘవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన కుమారుడు మురళిస్వామికి ధైర్యం చెప్పడంతో పాటు వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

రాజాపూర్, జనవరి 17 : శీతకాలంలో ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సాధన అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాపూర్‌లో వైద్యశిబిరం నిర్వహించి అవసరమైనవారికి మందులు అందించారు.

కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన

రాజాపూర్, జనవరి 17 : పేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ నాయకులు యాదయ్యచారి, మాధవరెడ్డి అన్నారు. బుధవారం తిర్మలాపూర్‌లో వికాసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సంకల్పయాత్ర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, మహిపాల్, శరత్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, విష్ణు, నర్సింహులు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని వెంచర్ రాళ్ల తొలగింపు

జడ్చర్ల, జనవరి 17 : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుట్ట వద్ద అనుమతి లేకుండా అక్రమ లేఅవుట్ చేసి వెంచర్‌ను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మహమూద్‌అలీ బుధవారం ప్లాట్లకోసం పాతిన రాళ్లను డోజర్ సాయంతో తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా వెంచర్లు, లేఅవుట్లు చేయరాదన్నారు.

ఇసుక డంపు వేలం

జడ్చర్ల, జనవరి 17 : మండలంలోని అమ్మపల్లి, నెక్కొండ గ్రామాల మధ్య దుందుభీ నది నుంచి అక్రమంగా తవ్వి నిల్వ ఉంచిన 80ట్రాక్టర్ల ఇసుకను ఈనెల 10వ తేదీన సీఐ రమేశ్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుకను జడ్చర్ల రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అక్రమంగా డంప్‌చేసిన ఇసుకకు బుధవారం తాసీల్దార్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం క్యూబిక్‌మీటర్ ఇసుకకు రూ.600లు ఉండగా, వేలంలో రూ.700లకు శేఖర్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. మొత్తం 240 క్యూబిక్ మీటర్ల ఇసుకకు గానూ రూ. లక్షా 68వేలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ రాజీవ్‌రెడ్డి, ఆర్‌ఐలు రాఘవేంద్ర, సలావుద్దీన్ తదితరులు ఉన్నారు.

కిక్ బాక్సింగ్ టోర్నీలో పతకాలు సాధించాలి

విద్యార్థులను అభినందిస్తున్న రాంరెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 17: జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించాలని చైర్మన్ బెక్కరిరాంరెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ఈనెల 21, 22వ తేదీల్లో జరగనున్న ఖేలో ఇండియా మహిళా కిక్‌బాక్సింగ్ టోర్నీకి ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు వర్షిని, యామిని, కావ్య, సాయిసృజన, సౌమ్య, సారిక, శ్వేత ఎంపికయ్యారని, ఈమేరకు బుధవారం గ్రామర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఆత్మరక్షణకు ప్రతిఒక్కరూ యుద్ధవిద్య నేర్చుకోవాలని సూచించారు. కరాటే మాస్టర్ రవికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, సలహాదారులు వినయ్‌కుమార్, ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ రవికుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారిణికి చేయూత

మహ్మదాబాద్, జనవరి 17: క్రికెట్‌లో మండల, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న క్రీడాకారిణికి కేఎస్‌ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.20 వేల విలువ చేసే క్రికెట్ కిట్‌ను అందించారు. మండల పరిధిలోని షేక్‌పల్లితండాకు చెందిన గోన్యానాయక్, కూతురు నందిని తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అండర్-17కు ఎంపికైంది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రోత్సాహం అందకపోవడంతో ఆమె తీవ్ర నిరాశకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కేఎస్‌ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ, ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి ముందుకు వచ్చి ఆమెకు ధైర్యం చెప్పారు. అండర్-17 క్రికెట్‌లో ఆడాలని ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్టు అందించారు.

పోమాల సర్పంచ్‌కు ఆర్థికసాయం

నవాబ్‌పేట, జనవరి 17 : అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్న పోమాల సర్పంచ్ కృష్ణయ్యకు మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బాసటగా నిలిచి ఆర్థికసాయం అందజేశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న కృష్ణయ్య పరామర్శించి, అతడి కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో మాజీ ఎంపీపీ శీనయ్య, రుద్రారం మాజీ సర్పంచ్ లక్ష్మీకృష్ణ గౌడ్, లోకిరేవు మాజీ సర్పంచ్ వెంకటేశ్, కాకర్జాల మాజీ సర్పంచ్ అబ్దుల్‌అలీ, సిద్దోటం మాజీ సర్పంచ్ నర్సిములు, తీగల్‌పల్లి మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య తదితరులు ఉన్నారు.